అంటరానోళ్ళ ఆత్మకథలు

**–ఎండ్లూరి సుధాకర్**

# డప్పుగొడితే సరస్వతి చిందులెయ్యాల!

నేను లింగారెడ్డిపల్లెలో రోజంతా సెడదిరిగే వోన్ని. పగల్లే!రాత్రిర్లే! నేనూ, అంతోనిగాడూ పాద స్తమానమూ కుక్కల మాదిరి తిరిగేది. అంతోని గాడంటే ఎవుడూ? నాగత్త కొడుకూ, శాంతమ్మ తమ్ముడూ. అయ్యన్నీ ఎందుకూ? ఆడు నా సిన్న సెల్లెలు మొగుడు. వాడికి నేనంటే బో యిది. యాపన్జెప్పినా జేస్తడు. వోడు కజ్జికాయల మాదిరి బుగ్గలేసుకొని కిసకిస నవ్వుతావుంటే బో సుందరంగుంటు వల్ల నాయాలు.

"బావా! నువ్వు గడ్డి దినమంటే తింటా బావా! నీ మాట కాదంటవా? అనేవోడు.

ఇంక నాకు మండుకొచ్చేది.

"ఛ్ఛాయ్! మూసుకో! యాందిరా ఆ మాటలు"? అన్నేను కసురుకునేది.

"బావా! ఇయ్యాల గూడెంలో ఒక పెళ్ళుండాది. ఆడకి బోదంపా! మా పెదబోడన్న, చినబోడన్న పలకేసే దానికొస్తరు. ఆల్లను గలవాల్సిందే! ఆల్ల దరువు ఇనాలిసిందే అనేవరకి ఇంగ నాక్కూడా ఉచ్చాకం బుట్టకొచ్చింది.

మా వోళ్ళ మాటల్ని పాటల్ని దొరికినయి దొరి కినట్టు మూటగట్టుకోను బయల్దేరినం. జగ్గునక జగ్గునక జగ్గునక అంటా నోటి దరువేస్తా అంతో నిగాడూ, వాడితో పాటు సిందేస్తా నేనూ పెళ్ళికి బోయినం.

* * * * * *

మా పెదవోడి బావ మెత్తబడ్డ ఆవు మాదిరి గుండు. చినబోడి బావ మటుకు ఒంగోలు గిత్త మాదిరి బోకుశాల గుంటడు. వాడు సుక్కేసి పలక బట్టుకుంటే సుక్కలైనా సరే జలజలా రాలి పోవాల్సిందే! "బావా! నాకు బువ్వ లేకపోయినా సింతలేదు గానీ, డప్పు మాతరముండాలి. నాకు దాని మీద బో పేమ గదూ! అది సంకమంటే సాలు, ఇంగేమీ అడగబల్లే! ఎక్కడికైనా బోతా!" అంటుంటడు.

సరే! మేము పెళ్ళికాడికి బొయ్యేతలికి మంట రాజేసి డప్పులకి సెగబెడతా వుండరు పెదబోడి బావ, చినబోడి బావ.

డప్పులు బిగుసుకున్నంక వోళ్ళిద్దరూ మాకాడికొచ్చి కూసున్నరు.

"మా డప్పుల మోత మల్లీ మల్లీ యినాలంటవు గదా సుదయ్య బావా! యియ్యాల యిందువులే" అన్నరు.

అసలు ఈ డప్పులు ఎవురు సేస్తరు బావా! అని నేనడిగిన.

ఆ మాటకి ఒకరమ్మిడి వొకరు, ఇద్దరూ కలిసి జవాబు జెప్పింద్రు.

"డప్పులెవురు జేస్తరా? మాస్టీలోల్లు కదూ! ఆల్లు జేస్తే మనం మోతేసుకుంటం".

"డప్పులెట్ట జేస్తరో? అన్నా నేను.

యాపసెక్క దీసి మాస్టోనికిచ్చేది. రేలసెక్క యితే ఇంకా బాగుంటది. వాడు దాన్ని సెక్కి బాగ కడెంబెట్టి బిగిస్తడు. ఆడు బొందులేసి బిగిస్తడు. మాస్టోల్లు మన జాతోల్లే. మనల్ని అదు క్కుంటరు. దున్నచెర్మం దెచ్చి మూడురోజులు నానబెట్టాల. ఇంగ ఆవంతనే సింతగింజలు దెచ్చి పగ్గాలేసి బాగా దంచేది. దాని అంచులకి బూసి పగ్గాలేసి బిగిస్తారు. గుండటి కడెమేసి నలుగురు బట్టి సెర్మాన్ని బిగియ్యాల. ఒక బండ కింద పచ్చి తప్పెట పెట్టాల. ఇంగ బాగ ఎండకాత్తా వుంటే ఒక మద్దేనం ధాక అట్టనే పెట్టి తీసి అంచులు గించులు కోసేది. మన్నంగ చేసుకోవేది. కూసింత మంటేసుకోని కాకబెట్టి సుతిజూసుకునేది.

దీనికి కుర్రదున్న సెర్మం గావాల. ఒక సమచ్చరం గానీ రెండు సమచ్చరాల్దిగానీ వొగిసున్నదయితే బాగుంటది.

"అబ్బా! దీనెనక పెద్ద కతుండదే! సరేగానీ బోడయ్య బావా! నువ్వు బో చతురగ డప్పుగొ డతావంటనే! అనేరికి మా బోడయ్య బావ తప్పెటందుకోని ఓ దరువేసి అన్నడు గదా!

"నిజ్జం జెబుతుండ సుదయ్య బావా! నేనుగానీ సుక్కేసుకోని కాకబెట్టిన పలక వాయిస్తే, దీనబ్బ డాల! సరస్వతి గూడ ఈన అవతల బారనూకి సిందులెయ్యకపోతే నేను మా యబ్బకి బుట్టలా! నేను మల్లెల చినబోడయ్యనే గాను. యానమకుం టుండవో!" అన్నడు మీసం మెలేసుకుంటా.

"ఓ యబ్బో అంత గొప్పదన్నమాట ఈ డప్పు!" అన్నడు అంతోనిగాడు.

"ఆ..ఈ తప్పెటతో శానా పనితనం జెయ్యొచ్చు. ఓ యబ్బ! ఎన్నుండయ్యి దరువులు!

'కర్రసాముండే, బజమండే, పీర్లదరువు, సింద రువు, సిటెకలు, పెదవులి దరువుండె, గుర్రపు దరువు, సావు దరువు, అమ్మోరి దరువు ఇట్టా శానా దరువులుండయ్యి. మంచి పనోళ్ళుండరు మనోళ్లల్లో. ఆరోను, దిబ్బయ్య ఇంకా శానామంది వుండరు.

* * * * * *

అప్పుడప్పుడు మన నాలుగూర్ల మద్దెన డప్పుల పోటీ గూడా వుంటది. పోటీలకి మేమిద్దరం బోతే వాళ్ళు వాయించరు. వాళ్ళు మనోళ్ళేగానీ మమ్మ ల్నిజూసి సాలిచ్చుకుంటరు. ఆళ్ళ మీన మేము మొనగాళ్ళమని కాదుగానీ అట్టా జరుగుతాది.

ఈ డప్పుల మీన అన్ని సబ్దాలు పట్టుకోవచ్చు. రైలుగానీ, మెరువుగానీ, వాగుగానీ, పొంగుగానీ, దేన్నైనా బట్టుకుంటం. తెల్లవార్లూ, పొద్దుకూకులూ వాయించమంటే వాయించమూ! తిర్నాలకు బోతే అయిదు రోజులైనా వాయిస్తుండ్లా! అయితే, మందేసుకుంటేనే డప్పు కంగుమనేది. దాంతోటి ముక్క బడితే ఇంగ తిక్కరేగిపోద్ది. దరువులు పరుగుల్దీస్తయ్యి, తిర్నాల్లకి బోయినప్పుడు మందు గొట్టకుండ తప్పెట ముట్టుకుంటే ఆసాములూరు కుంటరా! తిట్టిన తిట్టు తిట్టకుండా తిడతరు. ఆల్లే సారాయి బోయించేది. మనకు యిట్టమున్నా, కట్టమున్నా సారాయి దాగాలిసిందే! ఇంత కట్టపడి వాయిస్తే యేమి లాబం? డబ్బులు గిట్టుబాటయి తయా? మంగలోల్ల మేలానికేమో ఎక్కువిత్తరు. మాకేమో తక్కువిత్తరు. మంగలోల్లేమో మా నందిట దూరుకోని యేం వాయించకుండ వుంటరు. అల్లకు యేలిత్తే మాకు నందో బొందో సేతులో పెడతరు. యాంది బావా! అయిదు రోజులు కట్టపడి వాయిస్తం. మా కట్టం ఎవురుకి తెలుసుద్ది? ఈ సిల్లకర్రకీ, తప్పెట వుల్లకీ తెల్సుద్ది.

సీరామనవుమికీ, తిర్నాల్లకీ, పోలేరమ్మ జాతరకీ, దేవర్లకీ అన్నిటికీ మేమే గదూ వాయిచ్చేది. ఇవీ గివీ వుంటే అయన్నీ మాదిగోడి మీదగా పోతాయని ఆళ్ళ నమ్మకం.

పోలేరమ్మకి బండ్లు గడతరు ఆసాములు. నలు గురు బట్టుకుంటరు యెద్దుల్ని. ఇంగ మేము యెద్దుల సెవుల్దగ్గిరికి సేరేది. ఖణ ఖణ ఖణ

తప్పెట వాయించేది. గూబలు గుయ్యి మంటయ్యి. సిల్లకర్రతోటి వాటి వెవుల్లో బొడిస్తే పేరాల్దిసి పరుగుల్దీస్తయ్యి.

గొల్లోల్లకి సివాలొస్తయ్యి, ఆల్లకి మేమే వాయించేది. మాకు అలుపొచ్చేటాలకి ఆసాములే మందుబోస్తరు. మందు సంగతంతా ఆళ్ళే చూసుకుంటరు. మనకేం సంబందంలే! రెడ్డిగారి పిల్లలకి, వాళ్ళ పెళ్ళిళ్ళకి మేమే గదూ వాయించేది. మందు బోయించేది ఆళ్ళే! తప్పెట గొట్టించేది ఆళ్ళే! సిందులేయించేది ఆళ్ళే! ఆళ్ళ పాలేర్లతో అన్నం బెట్టిస్తరు. యింట్లోకి రానియ్యరు. బయట కూసువేది, బయట్నే తినేది. బయట్నించే బొయ్యేది. బయటి మనుసులంగదూ!"

చినబోడి బావ గుండె బరువెక్కిపొయినట్టైంది. వేను బొయ్యి వాళ్ళ మనసు కలత బెడితినే అనుకొని యంటనే మాట మార్సిన. "యాంది సిన బోడిబావా! ఇందాక ఈ డప్పు బిర్రబిగిసి వున్నది, ఇప్పుడేంది మెత్తగా గుంట వడ్డట్టుండాది"అనడిగిన.

చినబావ లేసి నిప్పు రాజేసి మంటేస్తా జెప్పిండు.

"మంట మీన డప్పుబెట్టి సెగజేసుకోవాల. అది బిర్రున బిగుసుకోని జాయిగ కాకొస్తది. అప్పుడు పలక మీన సెయ్యేస్తే ఫళఫళఫళఫళా మంటది. అరదగంటుంటే యింగ బిగువుండదు. కాక మీను వ్వనప్పుడే డప్పుగొట్టాల. ఇంగ సుక్కమింగి ఆడకి బోతే బయ మేత్తా ఫుంటది.

పలక పగులుద్దెమో, పగులుద్దేమోనని!!

మాదిగోడికి ఇంటికో డప్పుండాల్సిందే! కాపులూ, రెడ్డిగోర్లూ వుంటారు. ఆళ్ళు పిల్చినప్పుడల్లా డప్పెత్తకబోవాల. నేను బోలేదనుకో. "అబయ్యా! నువ్వు రాలేదు. నీ డప్పు వాద్యెం లేదు. నీ బాగం లేదు. నీకు డబ్బులిచ్చేది లేద"నంటరు. అందుకని ఇంటికో డప్పెత్తుక బోవాల.

డప్పు అయిదు రోజులు వాయిస్తం. మూడు రోజులు వాయిస్తం. ఎన్రోజులైనా వాయిస్తం. అట్టా వాయిస్తవుంటే సెయ్యంతా నొస్తది. ఒల్లంత సెమట. గూడలు బట్టేస్తయ్యి. అలుపొచ్చే వరకి ఆసాములొచ్చేది.

యెయ్యండ్రా! యెయ్యండ్రా అని అదిలించేది. అరిసేది. మందు బోయించేది.

అయిదు రోజుల తరవాత వళ్ళు జూస్తే ఏముంటది! కాల్లు సేతులాడతయ్యా! నోరులేని తప్పెట నొచ్చుకోదు గాని ఇంగ మాకైతే ఒల్లంత నొప్పులే గదూ!"

"అయితే ఎట్టైనా నువ్వు నాకు డప్పు నేర్పియ్యాల బోడి బావా!" అన్నా దడదడబా డప్పు మీన వాయిస్తా. పెద బోడిబావ, చినబోడిబావ యిగరబడి నవ్వుకోని వాసాయ జూసిండ్రు.

మిగతా
75వ
పేజిలో.



నేటి శర్మిష్ఠ కేవలం తల్లిగా మాత్రమే మిగిలింది. 'నా పురు కుశలమే కదా?' అనే ప్రశ్న తప్ప వేరొక ధ్యాసే లేదు.

శుక్రాచార్యుని ఘోర తపస్సు కారణంగా చింతా గ్రస్తులైన కచుడు, యతి, అంగిరస మొదలైన ఋషి – మునులకు కలిగే భయం లాటి భయం కాదు నాది. నా భయం అంతా ఒక్కటే – పురు ఎక్కడుంటాడు? విజయుడైన 'యదు'తో పాటు హస్తినాపురం వెళతాడా? వెళ్ళి వుంటే దేవయాని 'పురు'ని గుర్తుపట్టేస్తుందా? పురు ముఖ కవళి కలన్నీ మహారాజులాగే వుంటాయి. దేవయాని ఒకవేళ 'పురు'ని గుర్తుపట్టేస్తే...

నాతోపాటు నా సంరక్షకులు వున్నారు. వాళ్ళే కాకుండా ఈ అలక కూడా నాతోపాటు వస్తున్నది. ఈ బంగారు తీగలవంటి కేశాలతో అందమైన ఈ పిల్ల మా పురుని ప్రేమించింది. ఆ విషయం తను ఎవ్వరూ బయటపెట్టలేదు. అయినా పూవు వికసిస్తే దాన్ని ఎంత దాచిపెట్టినా, దాని పరిమళం ఎక్కడికి పోతుంది? ఎలాగో ఒకలాగ ఆ పరిమళాన్ని బట్టి ఆ పూవుని గుర్తించవచ్చుకదా! ఈ పిల్ల కూడా నాతోపాటు వస్తానని మొండికేసింది. నాకు కూడా ఈ అమ్మాయి నాతోపాటు రావడం మంచిదే అనిపించింది. కాని ఒక్కోసారి పురుని తలచుకొని ఈ అమ్మాయి ఏడుస్తూంటే, చూసి నా మనసు కరిగిపోతూంటుంది. అర్ధరాత్రి అయినా కళ్ళు మూతలు పడటంలేదు. గత పదునెనిమిది సంవత్సరాల జ్ఞాపకాలు సజీవంగా నా మనో ఫలకం మీద ప్రత్యక్షం కాసాగాయి. మొట్టమొదటి ఆ భయంకరమైన రాత్రి మొదలుకొని...

* * *

ఆ అర్ధరాత్రి మాధువుడు వెళ్ళిపోయాడు. నేను ఆ గాఢాంధకారంలో, కుండపోత వర్షంలో ఒంటరిగా మిగిలిపోయామా? ఒంటరిగానా? కాదు! నా పురు కూడా నాతోపాటు వున్నాడు! పురు తడిసి ముద్దయిపోయాడు – రేపు తనకేమైనా జబ్బుచేస్తే?

ఆ భయంకరమైన పంచభూతమీద నాకు చాలా కోపం వచ్చింది. ఒక తల్లి తన బిడ్డతో ఈ నిర్జన ప్రదేశంలో నిస్సహాయంగా పడి వుందనే కనికరం కూడా లేకుండా ప్రవర్తిస్తున్నాయి. కావాలంటే అది నాకు ఆత్మస్థయిర్యాన్ని ఇవ్వగలదు. ధైర్యాన్ని పెంపొందించగలవు. కాని అందుకు విరుద్ధంగా నన్ను భయపెడుతున్నాయి. ఎముకలు కొరికేటంత ఈదురుగాలి, కారు మేఘాలతో నిండిన ఆకాశం, ఉరుములూ, మెరుపులూ ఇవన్నీ ఎందుకిలా నాపై పగ తీర్చుకోవాలనుకుంటున్నాయి. మనిషే పాషాణ హృదయుడుగా మారుతున్నప్పుడు, పాషాణాల నుంచి మానవతను ఆశించడం వ్యర్థం. దేవయాని నా ప్రాణాలు తీయడానికే చూసింది! మహారాజు ధైర్యంచేసి ఆ భూగృహం నుంచి విడిపించి వుండకపోతే ఈపాటికి అభాగ్యురాలైన ఈ శర్మిష్ఠ జీవితం ఎప్పుడో అంతమై వుండేది! కాని ఒక హద్దుమీరి మనిషి ప్రేమించకూడదనేదే జీవితంలో ఒక సాంప్రదాయమా? మహారాజు నా ప్రాణాలను కాపాడిన విషయం నిజమే. కాని తన ప్రియమైన శర్మిష్ఠను, ప్రియురాలిని ఇలా నిస్సహాయురాలిగా, అనాథగా గాలి, వానలో అదీ రాత్రివూట ఎలా వదిలివేయగలిగారు? ఇందుకు భిన్నంగా ఆయన 'శర్మిష్ఠా! నాకు రాజసింహాసనం వద్దు, ఐశ్వర్యం వద్దు, నీవే నాకు కావాలి. పద, నేను కూడా నీతో పాటే వస్తాను రా, మనం ఏ హిమాలయ ప్రాంతానికో పోయి సుఖంగా వుందాం!' అని వుంటే నాకెంత ధైర్యంగా వుండేదో, ఎంత ఆనందం కలిగేదో!

కాని, ఆయనను నాతోపాటు రానిచ్చేదాన్ని కాదు. ఆయన పలికిన ఆ ధైర్యపు మాటలనే పదే – పదే స్మరించుకొని ఈ భయంకర వాతావరణాన్ని ఎంతో ఆనందంగా భరించేదాన్ని. కాని, శర్మిష్ఠకు, ఈ శర్మిష్ఠకు అంత అదృష్టమా?

ఆ రాత్రి నేను ఎంత దూరం నడిచానో నాకే తెలియదు. 'పురు'ని ఎత్తుకొని, పిశాచాల కూతల వంటి భయంకరమైన ఈదురుగాలికి భయపడకుండా, ఉరుములకూ – మెరుపులకూ భయపడకుండా, గాలిపటంలా, అవిశ్రాంతంగా ఎగిరే పక్షిలా, ఊగుతూ – తూగుతూ – గాఢాంధకారాన్ని చీల్చుకుంటూ ఎలా ఆ రాత్రంతా నడిచానో నాకే ఆశ్చర్యం వేసింది. బహుశా, ఆపద సమయంలో మనిషిలో, అంతర్లీనంగా వున్న శక్తులన్నీ బయటికి వచ్చి శత్రువులను ఎదుర్కొంటాయేమో! రాజకుమారిగా అతి గారాబంగా పెరిగి, ఎవ్వరూ పల్లకీలో విహరిస్తూ పూలబాటలో నడిచిన నేను ఇప్పుడు అరణ్యమార్గంలో, ముళ్ళబాటలో ఎన్ని ఝాములో అలా నడుస్తూ ముందుకు సాగిపోయాము. హస్తినాపురాన్ని వదిలి, మృత్యుకూపం నుంచి బయటపడి చాలా దూరం పరుగెత్తుతూనే వున్నాను. ఆ సమయంలో నేను వృషపర్వ మహారాజు కుమార్తె శర్మిష్ఠగా, యయాతి మహారాజు ప్రియురాలిగా కాక, కేవలం ఒక బిడ్డకు తల్లిగా, బిడ్డను రక్షించుకునే తల్లిగా ముందుకు సాగిపోతున్నాను. ఈ ప్రపంచంతో నాకు ఎటువంటి బంధాలు లేవు ఒక్క 'పురు' తప్ప. ఆ చిన్నారి బాలుడు చలికి వణుకుతూ గుండెలకు హత్తుకుపోతూంటే ఎలాగైనా నా బిడ్డను కాపాడుకోవడం కోసం, జీవించాలనుకుని నేను ముందుకు సాగిపోయాను. నా బిడ్డను పెంచి, పెద్దచేసిన తర్వాత నా బిడ్డ పరాక్రమాన్ని కనులారా తృప్తిగా చూసుకున్న తర్వాతే మృత్యువును ఆహ్వానించాలని నిశ్చయించుకున్నాను.

రెండవ రోజు ఉదయం ఒక చిన్న పల్లెలోని దేవాలయంలో కాసేపు విశ్రాంతి తీసుకుందామని కాస్త ఆగాను. అంతలోనే నాలో ఒక ప్రశ్న తల యెత్తింది. ఇంకా ముందుకు వెళ్ళాలనుకుంటే, ఎక్కడ వరకు? తండ్రిగారి దగ్గరకు వెళ్ళనా? మమ్మల్ని చూసి ఆయన చాలా సంబరపడతారు. కాని, తన ముద్దుల కుమార్తె – శర్మిష్ఠ –

49వ పేజీ తరువాయి....

"ఇప్పటోళ్ళు ఎవురు నేర్చుకుంటుండరు. తక్కువనుకుంటుండ్రు. యాంది పెద్దోల్ల కాడ నేర్చుకునేది అనుకుంటరు. కర్రసాదన నీ, కరాటీలని యాందేందో ఆటెంటబడుతుండరు. ఈ మట్టి గిట్టి అంటించుకోను ఇప్పటోళ్ళు ఇష్టబడుతుండరా! ఇంగ సినిమాలొచ్చే! పోకులు మారే! వాయిచ్చే వాళ్ళకాడికి బోయి సుతి నేర్వలేరు.

ఒకరికొగరు వోళ్ళే తెలివి కొద్దీ నేర్చుకుంటే యిజ్జ నిలుపుకుంటరు. అళ్ళుగూడ పైల్లోకొస్తరు. రాకపోతే యేం జరుగుద్ది? జాతి యిజ్జలన్ని నశించి పోతుండ్లా!"

"అయితే నీ గురువెవురు బావా?" అనడిగిన నేను. ఆ మాటకి పెదబోడెయ్య అన్నడు గదా! "నాకు దప్ప గురు విజ్యగాడు. వెలి విజ్య, మా జేజినాయన ఉక్కియ్య కోడిగూయక ముందే నిద్దర లేసేవోడు. సలికాలం లే! వానా కాలం లే! ఇంగ యా కాలమైనా సరే! పొద్ద పొప్ప పోసి నిప్ప రాజేసేది. దప్ప కాక బెట్టేది. ఖణ ఖణ వాయిస్తా వుండేది. ఇంగా సవ్వు యినేరికి మాకు నిద్దర దెంకబోయేది. ఇంగ నేమా ఈ చినబోడిగాడూ కుక్కి మంచాల్లేంచి లేసేది, మా జేజినాయన దగ్గర కూకునేది. తప్పిట మోత యింటా వుండేది. ఉక్కియ్య తాత పలక వాయిస్తావుంటే వోనొచ్చినా ఆగిపోవాల. సలిబుట్టినా చెంకపోవాల. సీకటంతా కరిగి తెల్లంగయ్యేది. బెరసవుంజు జుట్టు మాదిరి ఎర్రంగా పొద్దు బొడిసేది. ఇంగ మేము యాప్పుల్లే సుకోని పళ్ళు తోముకునేది. సద్దికూడు తాగేది. కొంచేపు ఆడుకునేది. దప్ప సాదన్జేసేది. మనకి డప్పయినా చెప్పయినా గురువిజ్య గాదు. వెలివిజ్య. మన జేజబ్బలే మన గురువులు".

"మా జేజినాయన యా పొద్దు గమ్మునుండడు, దప్పయినా కొడతా వుంటడు. చెప్పయినా కుడతా వుంటడు. అయ్యి జూసేగదూ! ఇయ్యన్నీ నేర్చుకునేది. మన తాతలంతా సచ్చిపోయిండ్లా! యాడికి బోతరు? మట్లోకి బోయినా తప్పెట గొట్టాల్సిందే! సెప్పులు గుట్టాల్సిందే! ఆకాసంలోకి బోయినా మబ్బులమీన నిలబడి దప్పులు గొట్టాల్సిందే. యాడికి బొయ్యినా తాతోల్లు సుకం గుంటరా! ఈడ యాంజేసిన్నో, అడా అదే జేస్తరు. పైయ్యోదేంది! కిందోదేంది? మాదిగోన్ని మట్టసంగ బతకనిస్తరా?"

పెదబోడిబావ పొగాక్కాడ మునివంటితో కొరికి తుపుక్కున వూసిండు. వాడి గుండెల్లో వుండే కసంతా ఆ వుమ్మిలో కానొచ్చింది నాకు.